



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు 8




## “విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్”

- తెలుగు భాష సాహిత్యభరితం, సంగీతభరితం - అందుకే అందమైనది
- నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజులు పూజించడం భారతీయుల అదృష్టం
- విజయవాడ ఉత్సవ్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్

వివరాలు 2లో

సంప్రదాయ సాంస్కృతిక వైభవానికి ప్రతిరూపం

## విజయవాడ ఉత్సవ్

2లో

కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్





## నిరంతరం భక్తుల్లోనే..

- భక్తులతో మమేకమవుతూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటూ..
- సమస్య ఏదైనా ఉంటే అక్కడికక్కడే సరిదిద్దుతూ..
- భక్తుల మన్ననలు పొందుతున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** దసరా మహోత్సవాలకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయా.. మీకు ఏమైనా ఇబ్బంది ఉందా.. ఇలా భక్తులతో మాట్లాడుతూ.. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చి సరిదిద్దుతూ ముందుకు సాగుతున్నారు.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ.. అప్పుడు ఇప్పుడు అని కాదు. ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని కాదు.. ప్రతిచోటకు చురుగ్గా కదులుతూ క్యూ లైన్ లలో సైతం భక్తులతో కలసి అడుగులు వేస్తూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. సమస్యలు ఏవైనా అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిఒక్కరికి సంతృప్తికరంగా అమ్మను దర్శించుకునేలా దిశా నిర్దేశం చేస్తున్నారు. 11 రోజులపాటు కొనసాగే శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అక్కడికక్కడే...అప్పటికప్పుడే... శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను భక్తులు ప్రశంసిస్తున్నారు. ప్రధానంగా దర్శనం కోసం భక్తులు వేచి చూచే సమయం తగ్గించడం... దర్శనానంతరం... లడ్డు ప్రసాదాల.. విక్రయ కేంద్రాల వద్ద రద్దీని నివారించడం... అన్న ప్రసాదం నిర్వహించే కేంద్రాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. 36 సెక్టార్లలో వందల మంది మిగతా 2లో...






## శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు బాగున్నాయి...

జగన్మాతను దర్శించుకున్న రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, కమిషనర్ రామచంద్ర మోహన్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ నేతృత్వంలో నవరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లు చాలా బాగా చేశారని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురాం కృష్ణరాజు అన్నారు. బుధవారం ఆయన శ్రీ అన్నపూర్ణాదేవి అలంకృత జగన్మాతను దర్శించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను వేద పండితులు అందజేశారు. ఆయనతోపాటు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కూడా జగన్మాతను దర్శించుకున్నారు.

## (మొదటిపేజీ తరువాయి)

### నిరంతరం భక్తుల్లోనే..



సిబ్బంది మధ్య సమన్వయం సాధించి మహోత్కృష్టమైన రాష్ట్ర పండుగను అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరూ ఏడాది పొడవునా గుర్తుంచుకునేలా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను ప్రతి భక్తుడు అభినందించడం విశేషం.

### భారీ కార్ల ర్యాలీతో ఎమ్మెల్యేను కలిసిన ఇందిరా ప్రియదర్శిని



**జి కొండూరు మేజర్ న్యూస్ :** ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నేడు విజయవాడలో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించనున్న శుభతరుణంలో గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదును కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆమెను, ఆమె భర్త తెదేపా నాయకులు అంకెమ్ సురేష్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అప్పగించిన పదవీ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, అత్యుత్తమంగా సేవలు అందించి, ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆమెకు సూచించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ కార్ల ర్యాలీతో విజయవాడలో నీటిపారుదల శాఖ కార్యాలయానికి చేరుకుని ప్రమాణస్వీకారం చేశారు తనపై నమ్మకం ఉంచి తనకు ఈ అవకాశం ఇచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్ కి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్(చిన్ని)కి ప్రత్యేక కృతజ్ఞతలు అన్న తెలిపారు.

### అన్నదాన కార్యక్రమానికీ 5000 విరాళం



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం లోని కృష్ణా కోపరేట్ బ్యాంకు దగ్గర మోటార్ పీల్డ్ వారు ఏర్పాటు చేసిన నవరాత్రుల సందర్భంగా దేవీ మండపం వద్ద అన్నపూర్ణ దేవిగా కొలువైన అమ్మవారి ని దర్శించుకున్న తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ఈ సందర్బంగా అమ్మవారి నీ దర్శించుకున్న లంక లితీష్ అన్నపూర్ణ దేవిగా కొలువై ఉన్న అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని, రాష్ట్ర ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమానికి కమిటీ మెంబర్స్కి తన సొంత నిధుల నుండి 5000 రూపాయల విరాళం అందజేశారుఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ దూరు బాలకృష్ణ, పిఎసిఎస్ కోపరేటివ్ చైర్మన్ కర్రెడ్ల వెంకటనారాయణ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ, సొసైటీ కమిటీ డైరెక్టర్ ఒరుగు వెంకటేశ్వరరావు, బిఎస్ఎన్ఎల్ ఎడ్వైజర్ కమిటీ డైరెక్టర్ మైక్ బాబురావు, మద్దినేని శ్రీనివాసరావు, బీసీ నాయకులు బుడిపూటి వెంకటరావు, బిటిఎస్ శ్రీను, దుర్గాప్రసాద్,జీనత్, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

### రెండో రోజు కొనసాగిన విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాలు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం రెండవ రోజు ఉత్సవాల్లో పాల్గొన్న కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు చిట్టిబాబు అక్కల రామ మోహన్ రావు (గాంధి),జంపాల సీతారామయ్య పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ దసరా ఉత్సవాలు రెండో రోజు కొనసాగాయి. రెండో రోజు ఉత్సవాల్లో అమ్మవారి విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు ప్రసాదం అందజేశారు.జానపద గీతాలు,హాస్య వల్లరి తో పాటు అనేక కార్యక్రమాలను ఆసక్తిగా వీక్షించారు ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, సొసైటీ చైర్పర్సన్ కోయ నెహ్రూ,అధికారులు పాల్గొన్నారు.

# “విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్”

**విజయవాడ ఉత్సవ్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్**

**తెలుగు భాష సాహిత్యభరితం, సంగీతభరితం - అందుకే అందమైనది**


**నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజులు పూజించడం భారతీయుల అదృష్టం**

**ఉపరాష్ట్రపతి అయ్యాక తొలి అధికారిక పర్యటన విజయవాడకే**

**విజయవాడ ప్రజల ఆతిథ్యం హృదయాన్ని తాకింది**

**కనకదుర్గ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం**

**విజయవాడ ఉత్సవ్‌కు శ్రీకారం చుట్టిన ఎంపీ కేశినేనిపై ప్రత్యేక ప్రశంసలు**



**విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** విజయవాడ పున్నమి ఘాట్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ – 2025 లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొని, నగర ప్రజల మనసు హత్తుకునేలా ప్రసంగించారు. ప్రారంభంలో అందరికీ “తెలుగు భాషలో నమస్కారం” చెప్పి తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉపరాష్ట్రపతి, తెలుగు భాష అందం, సాహిత్యం, సంగీతం వైభవాన్ని ప్రశంసిస్తూ, “అందమైన తెలుగులో పాడిన పాటలు అద్భుతంగా ఉంటాయి. సాహిత్యభరితంగా, సంగీతభరితంగా ఉండటమే తెలుగు భాషను ప్రత్యేకం చేస్తోంది” అని అన్నారు. విజయవాడ ఉత్సవ్ మరిన్ని దశాబ్దాలు, శతాబ్దాలు కొనసాగాలని ఆకాంక్షించిన ఆయన, నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకతను గుర్తుచేశారు. “దేశవ్యాప్తంగా దుర్గా నవరాత్రులు ఎంతో ప్రత్యేకం. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తితో పూజించే సంప్రదాయం భారతీయుల అదృష్టం. ఇది సాంప్రదాయానికి, సంస్కృతికి అద్దం పడుతోంది” అని పేర్కొన్నారు. మహిళా శక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయమని, అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా కొలవడం ద్వారా శక్తి, భక్తి రెండూ లభిస్తాయి అని ఉపరాష్ట్రపతి చెప్పారు. విజయవాడ ప్రత్యేకతపై మాట్లాడుతూ ఆయన, “విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్. రాబోయే రోజుల్లో విజయవాడ దేశంలోనే అభివృద్ధి చెందిన నగరంగా నిలవబోతోంది” అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై మాట్లాడుతూ, “విద్య, వైద్యం రంగాల్లో రాష్ట్రం ముందుకు సాగుతోంది. వికసిత భారత్ అనేది ఒక కల కాదు, అది నిజం. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తోంది. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య రంగాల్లో కూడా రాష్ట్రం విశేష పురోగతిని సాధిస్తోంది” అని అన్నారు. ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి అధికారిక పర్యటన విజయవాడకే రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆయన, “విజయవాడలో అద్భుతమైన గౌరవం లభించింది. ఇక్కడి సంప్రదాయాలు, సంస్కృతి దేశానికి గర్వకారణం. కనకదుర్గ అమ్మ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం నిక్షిప్తమై ఉంది” అని భావోద్వేగంగా తెలిపారు. మంత్రులు, అధికారులు అందరూ కలసి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరుతూ, రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక, ఉత్సవ వేదికపై గాయని గీతా మాధురి పాడిన పాటలను ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం, విజయవాడ ఉత్సవ్ లో పాల్గొన్న వేలాది మంది ప్రజల్లో ఉత్సాహాన్ని నింపగా, నగర అభివృద్ధి పై ఆయన విశ్వాసపూర్వక మాటలు హాజరైన వారందరిలో ఆనందాన్ని కలిగించాయి.

### ఎమ్మెల్యే వసంతను కలసిన ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు.



జి కొండూరు మేజర్ న్యూస్ : గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్రంలో పశుపోషణ రంగాన్ని ఆధునికీకరిస్తూ, రైతులకు ఆధునిక బ్రీడింగ్, ఆరోగ్య సేవలు అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ఏపీలో పశుపోషణ రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సంబంధిత కార్యక్రమాలు అమలు చేయడంలో తగు రీతిలో సేవలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని వారికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వారికి సూచించారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని కీర్తిరాయునిగూడెం గ్రామానికి చెందిన డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### దుర్గమ్మ సేవలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.



జి కొండూరు మేజర్ న్యూస్ : శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బెజవాడ కనకదుర్గమ్మను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే వసంతకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో నేడు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారిని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ మర్యాదలతో ఆయన్ని సాదరంగా స్వాగతించారు. వేదపండితులు ఆశీర్వదించి, అమ్మవారి చిత్రపటం, తీర్ధప్రసాదాలు అందజేశారు.

# సంప్రదాయ సాంస్కృతిక వైభవానికి ప్రతిరూపం విజయవాడ ఉత్సవ్

**- దుర్గమ్మ అవతారాలు ధైర్యం, విజయానికి ప్రతీకలు**

**- కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**

**- 3000 మంది కళాకారులు, 250 సాంస్కృతిక కార్యక్రమాలతో మెరిసిన విజయవాడ ఉత్సవ్.**

**- టూరిజం అభివృద్ధిలో సీఎం చంద్రబాబు కీలకపాత్ర**

**- అమరావతి ప్రపంచ నగరంగా తీర్చిదిద్దే దిశలో ముందడుగు..**

**- లోకల్ టు గ్లోబల్" దిశగా టూరిజం అభివృద్ధి - ప్రధాని మోడీ స్ఫూర్తి..**

**- “వికసిత భారత్ కోసం మోడీ, వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం చంద్రబాబు”**



విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ : విజయవాడ ఉత్సవ్ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రసంగించారు. దసరా సందర్భంగా సంప్రదాయ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక శోభతో విజయవాడ మెరిసిపోతుందని ప్రశంసించారు. “విజయవాడ రావటం నాకు చాలా సంతోషంగా ఉంది. దుర్గమ్మ తొమ్మిది అవతారాలు ధైర్యం, విజయం, శక్తికి ప్రతీకలు. ప్రతి ఏడాది ఇంద్రకీలాద్రి వద్ద జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా ఉంటాయి” అని షెకావత్ పేర్కొన్నారు. “విజయవాడ ఉత్సవ్ ద్వారా 3000 మంది కళాకారులు, 250కు పైగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శింపబడుతున్నాయి. ఇవి మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబాలు. మన పండుగలు మన జీవన విధానాల ప్రతిరూపాలు, గ్రంథాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు” అని కేంద్ర మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించిన షెకావత్, “ఆయన ఒక డైనమిక్ లీడర్. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అమరావతిని ప్రపంచ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడానికి సీఎం కృషి చేస్తున్నారు” అని పేర్కొన్నారు. పర్యాటక రంగాన్ని గ్లోబల్ స్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని మంత్రి విశదీకరించారు. “లోకల్ టు గ్లోబల్ దిశగా భారత్ ముందుకు సాగుతోంది. భాషా మాధుర్యం కోల్పోకుండా ఆయా భాషలకు ప్రాధాన్యత కొనసాగాలని ప్రధాని కోరుతున్నారు. పరిశుభ్రత, ఆధ్యాత్మికతలో విజయవాడ వేగంగా అభివృద్ధి చెందుతోంది” అని ఆయన అన్నారు. “వికసిత భారత కోసం ప్రధాని మోడీ కృషి చేస్తున్నారు. అదే దిశలో వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం సీఎం చంద్రబాబు ముందుకు తీసుకువెళ్తున్నారు. కలిసి మాట్లాడుదాం, కలిసి ముందుకు సాగుదాం” అని షెకావత్ పిలుపునిచ్చారు. విజయవాడ ఉత్సవ్ వేదికగా గజేంద్ర సింగ్ షెకావత్ చేసిన ప్రసంగం తెలుగు సంప్రదాయాల గౌరవానికి, రాష్ట్ర టూరిజం భవిష్యత్తుకు, జాతీయ అభివృద్ధి దిశలో ఆంధ్రప్రదేశ్ పాత్రకు ప్రతీకాత్మకంగా నిలిచింది.

# విజయవాడలో డీబీఆర్‌సీ హెయిర్ పికర్స్‌కు జీవనోపాధి సహాయ కార్యక్రమం



విజయవాడ మేజర్ న్యూస్ : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో బుధవారం హెయిర్ పికర్స్ మహిళలకు జీవనోపాధి సహాయ కార్యక్రమం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వెనుకబడిన వర్గాల మహిళలకు ఆర్థిక భద్రత కల్పించి, గౌరవం, ఆత్మగౌరవంతో జీవించే అవకాశాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. కార్యక్రమానికి ఎన్‌టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ రామదేవి అధ్యక్షత వహించారు. మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట నారాయణ మాట్లాడుతూ, వ్యర్థ సేకరించేవారు, హెయిర్ పికర్స్ మహిళలు స్వయంసహాయక సంఘాలు (ఎస్ హెచ్ జిఎస్) ద్వారా రుణాలను తీసుకుని చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ విధంగా వారు ఆర్థిక స్వావలంబనను సాధించి కుటుంబ భద్రతను పెంపొందించుకోవచ్చని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ "నమస్తే" రాష్ట్ర కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, అన్ని వ్యర్థ సేకరించేవారు, హెయిర్ పికర్స్ నమస్తే పథకం కింద తమ వివరాలను నమోదు చేసుకోవాలని, అందుబాటులో ఉన్న పథకాలు, సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. సమాజంలో గౌరవం, రక్షణ, సంక్షేమం అందుకోవడానికి ఈ పథకం ఎంతో ఉపయుక్తమని ఆయన పేర్కొన్నారు. డీబీఆర్‌సీ డిప్యూటీ డైరెక్టర్ చె.శ్యాముయేల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఒక్కొక్కరికి రూ.8,000లు విలువైన జీవనోపాధి సహాయం 30మంది హెయిర్ పికర్స్ మహిళలకు అందించబడిందని, మొత్తం రూ.2.5 లక్షలు వెచ్చించబడిందని తెలిపారు. డీబీఆర్‌సీ ఎల్లప్పుడూ వ్యర్థ సేకరించేవారి, హెయిర్ పికర్స్ సమాజం జీవితాలలో మార్పు తీసుకురావడానికి, జీవనోపాధి బలోపేతం ద్వారా కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రత్నకుమారి మాట్లాడుతూ, కార్మికులు బోస్సీ కార్డులు, ఈ-శ్రమ కార్డులు వంటి పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ పథకాలు వారి భద్రత, సంక్షేమం, భవిష్యత్తుకు రక్షణ కల్పిస్తాయని తెలిపారు. లబ్ధిదారులైన హెయిర్ పికర్స్ మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ కుటుంబ ఆర్థిక భారం తగ్గించడంలో, పిల్లల చదువులో, గౌరవంతో జీవించడంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు తక్కువగా భావించబడిన తమ పనికి గుర్తింపు రావడం గర్వకారణమని అన్నారు. డీబీఆర్‌సీ ప్రతినిధులు జీవనోపాధి అనేది కేవలం ఆదాయం మాత్రమే కాకుండా, గౌరవం, ఆత్మగౌరవం, సుస్థిర అభివృద్ధికు ప్రతీక అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ కోఆర్డినేటర్లు రమేష్, అనిత, ప్రవల్లిక పాల్గొన్నారు.

# శ్రీకొండలమ్మ ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రులు








శ్రీసుదర్శన రుద్ర, మూల, మంత్ర హోమం

గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ సెప్టెంబరు 24 : కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది.22.09.2025 నుండి 02.10.2025 వరకు జరుగుచున్న శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా బుధవారం ఆశ్వయుజ శుద్ధ తదియ సందర్భముగా శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనము ఇవ్వటం జరిగినది. ఈరోజు ఉదయం ప్రాతఃకాలార్చన, ఉ గం%××% 9-00 ల నుండి శ్రీ అమ్మవారికి సహస్ర నామార్చన, సమస్త వ్యవసాయాభివృద్ధి, వ్యాపారాభివృద్ధికి, శ్రీ సుదర్శన, రుద్ర, మూల మంత్ర హోమములు జరిగినవి. శ్రీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, ఎక్స్- అఫీషియో మెంబర్ రుద్రపాక శరత్చంద్ర శివ సంతోష్ శర్మ శ్రీ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాట్లను పర్యవేక్షించి కుంకుమ పూజ, హోమములో పాల్గొనినారు. ఉ. గం.11.00 లకు శ్రీ విఘ్నేశ్వర ఆర్కెస్ట్రా గుడ్లవల్లేరు వారిచే ఆర్కెస్ట్రా భజన, మధ్యాహ్నం 1.00 లకు శ్రీ రామాంజనేయ భక్త భజన బృందం, కవిపురం వారిచే భజన కార్యక్రమాములు జరిగినవి. సాయంత్రం గం%××% 5-30 ని%శ్రీ% ల నుండి సాయంకాలార్చన, ఉంజల్ సేవ, పంచహారతులు, మంత్ర పుష్పములు, చతుర్వేదస్వస్తి అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగినవి. రాత్రి గం.7.30 ని%శ్రీ%లకు న్యూనైట్ ఎడ్యుకేషనల్ సొసైటి, గుడివాడ అంధ కళాకారుల బృందంచే భక్తి సంగీత విభావరి, రాత్రి గం. 9.30 ని.లకు శ్రీ శ్రీనివాస నాట్యమండలి, విజయవాడ వారిచే శివలీలలు (మోహిని విజయం) అను పౌరాణిక నాటకం వంటి కార్యక్రమాలు జరిగినవి. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు సందర్భముగా విచ్చేయు భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలుగకుండా దేవస్థానము పరిసర ప్రాంతములలో పారిశుద్ధ్య కార్మికులతో బ్లీచింగ్ చల్లించడమైనది. పోలీస్ డిపార్ట్మెంట్ వారితో ఔట్ పోస్ట్, మెడికల్ , హెల్త్ డిపార్ట్మెంట్ వారితో ఫ్రీ మెడికల్ క్యాంప్ లు, అగ్ని మాపక శాఖ వారిచే తగు ముందస్తు జాగ్రత్త ఏర్పాటు చేయటమైనది. రేపు అనగా 25.09.2025 వ తేది గురువారం అమ్మవారికి శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణ జరుగును. శ్రీఘ్ర వివాహం కుజ దోష పరిహారం నిమిత్తం శ్రీ కాత్యామనీ హోమం జరుగుతాయని ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు.



## కుమారి భౌతిక కాయానికి నివాళులర్పించిన కైలే

పామర్రు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొమరవోలు గ్రామంలో కోటే రామనాథ్ తల్లి కోటే కుమారి అనారోగ్యంతో స్వర్గస్తురాలు కాగా పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్‌తో పాటు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి గ్రామ కమిటీల అధ్యక్షులు వీరే!



తోట్లవల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామకాలను పూర్తిచేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పామర్రు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని గ్రామ కమిటీలలో అధ్యక్ష పదవితో పాటు నలుగురు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులను నియమిస్తూ ఈ కమిటీలను పూర్తి చేసినట్లు వెంకటేశ్వర్ రెడ్డి ప్రకటించారు. తోట్లవల్లూరు కమిటీ అధ్యక్షునిగా చింతా రాజా శ్రీనివాస్, వల్లూరుపాలెం అధ్యక్షునిగా పరసా వెంకటేశ్వర్రావు, పాములలంక అధ్యక్షునిగా పాముల శ్రీనివాసరావు, రొయ్యూరు గ్రామ కమిటీ అధ్యక్షునిగా లుక్కా భరత్ గౌడ్, కనకవల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా బెజవాడ ప్రసాదరావు, చాగంటిపాడు అధ్యక్షునిగా మర్రెడ్డి వెంకటరామిరెడ్డి, బొడ్డపాడు అధ్యక్షునిగా గోపిశెట్టి ఫణి కుమార్, చినపులిపాక అధ్యక్షునిగా పాగోలు కోటేశ్వరరావు, ఐలూరు అధ్యక్షునిగా తూమాటి శివ కోటేశ్వరరావు, భద్రిరాజు పాలెం గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఆళ్ల శ్రీధర్ రెడ్డి, గురువిందపల్లి అధ్యక్షునిగా తూమాటి శివ నాగేశ్వరరావు, దేవరపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా సిరినేని మురళి బసవ పున్నారెడ్డి, గరికపర్రు గ్రామానికి దూసరి సుధాకర్, పెనమకూరుకు ఎం.వీర శ్రీను, కుమ్మమూరు గ్రామ కమిటీ అధ్యక్షునిగా బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి లతో కూడిన గ్రామ కమిటీలను నియమించినట్లు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

## ఆటో డ్రైవర్ పసుపులేటి సుబ్బారావు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

విజయవాడ, మేజర్ న్యూస్ : రుణ భారంతో సెప్టెంబర్ 23 న విజయవాడలో ఆత్మహత్య చేసుకున్న నవ యువకుడు, ఆటో డ్రైవర్ పసుపులేటి సుబ్బారావు మరణానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత హహించి ఆదుకోవాలని ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాది శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. గత ఏడాది వరదల నష్టాల నుండి కోలుకోలేని పరిస్థితులు ఒకవైపు ఉంటే, ఉచిత బస్సు పథకం వలన ఉపాధి కోల్పోయిన దారుణ పరిస్థితులు మరోవైపు ఆటో కార్మికులను ఘోరంగా కృంగదీస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో ఫైనాన్స్ బాకీలు కట్టలేని ఆటో కార్మికులకు ఆత్మహత్యలు తప్ప మరో దారి లేదనే దానికి పసుపులేటి సుబ్బారావు ఆత్మహత్య నిదర్శనం అన్నారు. ఇటీవల పెళ్లి అయిన సుబ్బారావుకు పది నెలల బాబు ఉన్నాడని, సుబ్బారావు భార్య, పిల్లాడు ఎలా బతకాలని ప్రశ్నించారు. గత ఏడాది వరదలకు ప్రభుత్వ విధానాలు కారణమనీ, ఇప్పటి ఆటో రంగం సంక్షోభానికి ప్రభుత్వమే కారణమనీ కావున పసుపులేటి సుబ్బారావు కుటుంబానికి ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణాల ఊభి నుండి ఆటో కార్మికులు బయటపడే విధంగా తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు ఇప్పించాలని కోరారు. వాహన మిత్ర పరిహారం పెంచి డ్రైవర్లు అందరికీ అందించే ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 21 రద్దు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఫైనాన్సియర్ కూడా సుబ్బారావు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపిన చంద్రబాబుకి కృతజ్ఞతలు

విజయవాడ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో చట్టం చేసి శాశ్వత పరిష్కారం చూపిన చంద్రబాబుకి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ బుధవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హైదరాబాదులో మాదిగల ఆత్మగౌరవ సభకు వచ్చి ఎస్సీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం చేస్తానని మాదిగలకు అప్పట్లోనే హామీ ఇచ్చారని కొద్ది కాలంలోనే ఎస్. రామచంద్రరావు కమిషన్ వేసి రాష్ట్రపతి ద్వారా ఆర్డినెన్స్ తెచ్చి 2000 సంవత్సరం నుండి 2004 వరకు మాదిగ, ఉపకులాలకు 24,500 ఉద్యోగాలు వచ్చాయంటే అందుకు చంద్రబాబే కారణం అన్నారు. ఇప్పటి ప్రభుత్వంలో రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ వేసి ఆ నివేదికపై 2025 ఏప్రిల్‌లో ఆడినన్స్ తెచ్చి ఆరు నెలలలోనే ఎస్సీ వర్గీకరణకు శాసన సభలో చట్టం చేసి శాశ్వత పరిష్కారం చూపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ మాదిగ జాతికి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాదిగ చిరకాల ఆకాంక్ష, ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ నవంబర్ 28న చలో విజయవాడ మూడు దశాబ్దాల మాదిగల విజయోత్సవ సభ పెడతా మని ఈ సభకు ప్రజాప్రతినిధులు, మాదిగ సంఘాల ఉద్యమ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్ర మాదిగలు పెద్ద ఎత్తున కదిలి రావాలని వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు.

## నేడు ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ వ్యాధిపై అవగాహన సదస్సు

విజయవాడ, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ నెల ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ (ఐఐహెచ్) అవగాహన మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడు వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ ఆసుపత్రి వైద్యులు, ప్రాంగణ హెడ్ డాక్టర్ అనుసువా గంగూలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును ఆన్లైన్ విధానంలో జూమ్ సెషన్ ద్వారా నిపుణులతో నిర్వహిస్తున్నామన్నారు. జూమ్ సదస్సులో పాల్గొనుటకు 4068102 633 ఐడీతో పాస్ వర్డ్ : LVPEIఏ2025. వ్యక్తిగతంగా, ఆన్ లైన్ లో పాల్గొనవచ్చునన్నారు. ఈ సదస్సు ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ పైన అవగాహన కలిగిస్తుందని, " నాట్ జస్ట్ ఎ హెడ్ క్ " (కేవలం తలనొప్పి కాదు) అనే అంశాన్ని ప్రచారం చేస్తుందన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ అనేది మెదడు పరిసరాలలో ఒక రకమైన ద్రవ పదార్థం అధికంగా పెరగటం వలన తలలో ఒత్తిడి పెరగటం ద్వారా సంభవించే ఒక రకమైన వ్యాధి అని, దీని వలన ప్రధానంగా తలనొప్పి రావటం, దృష్టి లోపాలు సంభవించటం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి మహిళలలో అందునా బరువు/ఊబకాయం ఉన్న మహిళల్లో/యువతలో ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ (ఐఐహెచ్) వ్యాధికి తక్షణం చికిత్స అవసరం అని, ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఉండటం వలన త్వరితంగా గుర్తించలేమన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ వ్యాధి లక్షణాలు అతి సాధారణంగా కనిపించి నప్పటికీ వాటి తీవ్రమైన మార్పులను సకాలం గుర్తించి సరియైన చికిత్స అందించటం చాల ముఖ్యమని, లేకుంటే దృష్టి లోపంతోపాటు, ఒకోసారి అంధత్వం కూడ సంభవించవచ్చునని వారు తెలిపారు. అందువలన నేనే ఈ వ్యాధి పట్ల ప్రజలకు వృత్తిపరమైన అవగాహన పెంపొందించుటకు, రోగ నిర్ధారణ గల ఆలస్యాలను నివారించుటకు, ముందస్తు చికిత్సలను ప్రోత్సహించుట ద్వారా తీవ్ర పరిణామాలను తగ్గించుటకు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఈ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9989130882, 8099512020 ఫోన్ నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

# నగరంలో ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు









## కలకత్తా తరహా బందరు కాళీమాత

## అమ్మవారిని శక్తి పతాల రూపంలో వేషం ధరించి నవరాత్రులు జరుపుకుంటారు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దుర్గాదేవికి అంకితం చేయబడిన పండుగ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా దసరా పండుగ జరుపుకుంటారు. ఈ దసరా పండుగ జరుపుకోవడంలో మచిలీపట్నంకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రత్యేక ఆచారాలతో సాంప్రదాయాలతో దసరా పండుగను బందరు ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. దసరా పండగ,దేవీ నవరాత్రుల పేరుతో తొమ్మిది రోజులు అమ్మవారిని శక్తి పతాల రూపంలో వేషం ధరించి నవరాత్రులు జరుపుకుంటారు. నవరాత్రులు పండుగ సందర్భంగా నగరంలో పలు చోట్ల అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేస్తారు మరి కొన్నిచోట్ల అమ్మవారు వేషం ధరించి శక్తి పటం రూపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అసలు మచిలీపట్నంలో ఈ శక్తి పటాలు సంస్కృతి పరిచయం చేసింది మూడు తరాల క్రితం బొందిలి బుద్ధి సింగ్ (దాదా) అనే వ్యక్తి మచిలీపట్నంలో కొలువైన ఈడేపల్లి శక్తి గుడి దేవాలయం ను నెలకొల్పారు. మచిలీపట్నంలో దసరా మహోత్సవాలను నిర్వహించే విధానాన్ని పూర్తిగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. పురాతన ఆలయ స్థల పురాణం ప్రకారం మూడు తరాల క్రితం క్రీస్తుశకం 1862 లో మచిలీపట్నంను బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న రోజులవి. హిందూ సంస్కృతి సాంప్రదాయాలు తెలియని బ్రిటిష్ వారి కాలంలో పశ్చిమ బెంగాల్ మిలటరీ ఉద్యోగిగా బొందిలి బుద్ధి సింగ్ (దాదా సింగ్) అనే మిలటరీ ఉద్యోగి అమ్మవారికి పరమ భక్తుడు. ప్రతిరోజు పశ్చిమ బెంగాల్ కలకత్తాలో అమ్మవారి దేవాలయం కు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉండేవారు. ఉద్యోగంను మధ్యలోనే వదిలి తన సొంత గ్రామమైన మచిలీపట్నంకు ప్రయాణమై వెళుతున్న సమయంలో బొందిలి బుద్ధి సింగ్ భక్తిశ్రద్ధలను అమ్మవారు మెచ్చి తనతో పాటు మచిలీపట్నం కు వచ్చిందని ప్రచారం. దీనితో దాదా సింగ్ అమ్మవారి కి తాటి ఆకుల పందిరితో దేవాలయంను నిర్మించాడు. బ్రిటిష్ కాలం లో ప్రస్తుతం మచిలీపట్నం గా పిలుస్తున్న బందరు లో అనేక అంటూ వ్యాధులు ప్రబలటంతో అనేకమంది ప్రజలు మృత్యువాత పడటం జరిగింది. ప్రజల కోరికపై దాదా సింగ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అంటువ్యాధులను ప్రబలకుండా అరికట్టడంతో బ్రిటిష్ వారు మచిలీపట్నంలో ఈడేపల్లిలో అమ్మవారి దేవాలయం ఏర్పాటు చేయడానికి అనుమతించారు. అప్పుడు పూర్తి స్థాయిలో దేవాలయంను నిర్మించారు. దాదా సింగ్ కలకత్తా నుండి అమ్మవారి రూపంను తీసుకువచ్చి ఈడేపల్లి సెంటర్‌లో అమ్మవారికి బ్రిటిష్ వారు సహాయంతో దేవాలయం నిర్మించాడని భక్తుల నమ్మకం. అప్పట్లో దసరా పండుగకు ప్రసిద్ధి చెందింది కలకత్తా నగరం. దసరా పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మచిలీపట్నం లో అమ్మవారికి పూజలు నిర్వహించేవారు. ఒకరోజు అమ్మవారు దర్శనంలో దాదా సింగ్ కు కలకత్తా తరహా దసరా ఉత్సవాలు జరిపించాలని అమ్మవారిని శక్తి పటం రూపంలో పూజించాలని ప్రవచించింది అప్పటినుండి నేటి వరకు 163 సంవత్సరాలుగా మొదటి తరం బొందిలి బుద్ధి సింగ్, రెండవ తరం దుర్గ సింగు, మూడవ తరం హరిప్రసాద్ సింగ్, నాలుగవతారం రవి కుమార్ సింగ్ ఇలా తరతరాలుగా అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. ప్రస్తుతం నాలుగోతరమైన రవికుమార్ సింగ్ వ్యవస్థాప కుటుంబానికి చెందినప్పటికీ మచిలీపట్నం నగరంలో ఈడేపల్లి సెంటర్‌లో దేవాలయంలో ప్రజలు అందరూ కలిసి పూజలు నిర్వహించి దసరా దేవీ నవరాత్రుల మహోత్సవాన్ని జరుపుతారు.మచిలీపట్నంలో శక్తి పటాల చరిత్ర రూపం ఈ విధంగా మొదలయ్యింది. ప్రస్తుతం దేవీ నవరాత్రులలో 25కు పైగా శక్తి పటాలు మచిలీపట్నంలో పూజలు అందుకోబడుతున్నాయి. దేవీ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. అమావాస్య రోజున మొదలైన పూజలు 9వ రోజు దసరా పండుగ విజయదశమితో ముగుస్తోంది.

**మొదటి రోజు అమ్మవారికి దృష్టిని కలిగించడం... కంటిలో చుక్క**

మచిలీపట్నంలో దేవీ నవరాత్రుల భాగంగా నగరంలో పలుచోట్ల శక్తి పటాలను ఏర్పాటుచేసి దసరా ఉత్సవాలను ప్రారంభిస్తారు. దీనిలో భాగంగా అమావాస్య రోజైన మొదటి రోజున అమ్మవారికి దృష్టిని కలిగిస్తారు. ఈ సందర్భంగా అమావాస్య రోజు అర్ధరాత్రి 12 గంటల సమయంలో మాంత్రికులు(అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే పూజారులు) కాపాలిక మంత్రాలు చదువుతూ స్మశానంలో దిగంబరులుగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారికి దృష్టిని కలిగిస్తారు దీనిని స్థానికంగా కంటిలో చుక్కగా పిలుస్తారు. మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతి దేవిగా అలంకరించబడతారు. దసరా ఉత్సవాలు మొదలై ఐదో రోజున అమ్మవారు మూలా నక్షత్ర సరస్వతి దేవిగా అలంకరించబడతారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోరుతూ అమ్మవారిని పూజిస్తారు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తారు. సరస్వతి దేవి జన్మ నక్షత్రంగా మూలా నక్షత్రాన్ని భక్తులు భావిస్తారు. ఇదే రోజు మచిలీపట్నంలో ఉన్న శక్తి పటాలు ధరించినవారు అమ్మవారి వేషం ధరించి వాయిద్యాల తో నగరమంతా నృత్యం చేస్తూ పర్యటిస్తారు. బందర్ లో ఉన్న అన్ని శక్తి పటాలు కోనేరు సెంటర్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేసి తిరిగి దేవాలయానికి చేరతారు.

**పగటి వేషాలు.... దసరా వేషాలు.... దసరా మామూళ్లు**

దసరా పండుగ సందర్భంగా కొంతమంది పేద ప్రజలు పగటి వేషాలు,దసరా వేషాలు వేస్తారు. ఇది దసరా పండగకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఓరోరి బుడ్డోడా వగలమారి బుడ్డోడా.. నీ సోకు నా సోకు నేలపై తాటాకు అంటూ పాటలు పాడుతూ కొంతమంది చిన్నపిల్లలు ఒంటి నిండా బొట్టులు పెట్టుకొని ప్రత్యేక నృత్యం చేస్తారు. దీనికి కానుకగా కొంతమంది ఆ పిల్లలకు డబ్బులు ఇస్తారు. ఇలా పేద ప్రజలు దసరా పండుగను అందరితో కలిసి జరుపుకుంటారు. అదేవిధంగా పెద్దవారు చిన్న పిల్లలకు దసరా మామూళ్లు రూపంలో డబ్బులు ఇచ్చి పిల్లలను ప్రోత్సహిస్తారు.

**చివరి రోజు విజయదశమి.జమ్మి కొట్టడం**

చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రతీకగా శమీ సమయతే పాపం శమీ శత్రువినాశనం అర్జున ధనుర్ధారి రామసే ప్రియా దర్శనం. పాండవులకు, కౌరవుల కు యుద్ధం జరిగే సమయంలో పాండవుల వైపు న్యాయం ఉందని భావించి తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై దాయటం దీని అర్థం. దసరా నవరాత్రులలో చివరి రోజైన విజయదశమి రోజు మచిలీపట్నం నగరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు మొదలైన పూజలు మరుసటి రోజు ఉదయం 9 గంటలతో ముగుస్తోంది. బందరు లో ఉన్న అన్ని శక్తి పటాలు కోనేరు సెంటర్ వచ్చి నృత్య ప్రదర్శన చేస్తారు. దీనికి నగరంలో ఉన్న అన్ని శక్తి పటాలు పోటీ పడతాయి. శక్తి పటాలను ప్రత్యేకంగా అలంకరించి కోనేరు సెంటర్ తీసుకువచ్చి నృత్యం చేయడాన్ని స్థానికంగా జెమ్మి కొట్టడం అంటారు. ఈ కార్యక్రమం తో దసరా మహోత్సవాలు ముగుస్తాయి. ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున ఈ నవరాత్రులు ముగిసేంతవరకు పోలీసు బలగాలను నగరంలో మోహరింప చేస్తారు. చివరి రోజు విజయదశమి నాడు పోలీసులు 24 గంటలు ఉద్యోగం చేస్తూ ప్రజలకు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తారు.



## నవంబర్ 26 నుండి 28 వరకు 9వ అంతర్జాతీయ యూనిఫాం మానుఫ్యాక్చరర్స్ ఫెయిర్ 2025

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సోలాపూర్ గార్మెంట్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, మహారాష్ట్ర ప్రభుత్వ టెక్స్‌టైల్స్ శాఖ సహకారంతో, 9వ అంతర్జాతీయ యూనిఫాం మానుఫ్యాక్చరర్స్ ఫెయిర్ 2025ను గర్వంగా ప్రకటిస్తోంది. ఇది నవంబర్ 26–28 వరకు, ముంబైలోని గోరెగావ్ నెస్కో ఎగ్జిబిషన్ సెంటర్ హాల్ నెం. 4లో జరగనుంది. ఈ మూడు రోజుల ఫెయిర్ 150కి పైగా జాతీయ బ్రాండ్‌లను ఒకచోట చేర్చనుంది. 30,000కు పైగా యూనిఫాం డిజైన్లు, 15,000 పైగా ఫ్యాబ్రిక్ డిజైన్లను ప్రదర్శిస్తుంది. ఇది నిజంగా తన రకంలో ఒక ప్రత్యేకమైన ప్రదర్శనగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం గ్లోబల్ యూనిఫామ్ పరిశ్రమకు అతిపెద్ద సోర్సింగ్ హబ్‌గా పనిచేస్తుందని అంచనా వేయబడింది.

## గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో అదనపు నైపుణ్యా కోర్సు నిర్వహణ





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ సెప్టెంబరు 24 :** స్థానిక గుడ్లవల్లేరులోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ లో ఇంగ్లీష్ ఫర్ కెరీర్ డెవలప్మెంట్ అనే అంశంపై అదనపు నైపుణ్యా కోర్సుని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల లోని ఇ ఎల్ టి సెంటర్ అధ్యాపక సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కోర్స్ ని బి ఫార్మశి నాలుగవ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 15 నుండి 19వ తేదీ వరకు శిక్షణ ఇవ్వగా ముగింపు కార్యక్రమం 23.9.2025 మంగళవారం నిర్వహించారు. ఈ కోర్సులో భాగంగా విద్యార్థులు ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, రెస్యూమే రైటింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ వంటి విభిన్న అంశాలలో శిక్షణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రామానుజన్ పార్థసారథి, సీనియర్ ప్రొఫెసర్ అండ్ డైరెక్టర్, ఇ ఎల్ టి సెంటర్, ఎస్ఆర్ జిఇసి గుడ్లవల్లేరు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ కోర్సును ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలను పెంచే విధంగా తీర్చిదిద్దారని తెలిపారు. ముఖ్యఅతిథి డాక్టర్ రామానుజన్ పార్థసారధి మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన భాషా ప్రావీణ్యమును పొందడం ఎంతో ముఖ్యమని అందుకు కావలసిన అంశాలను ఈ కోర్సులో రూపొందించామని తెలిపారు. కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ జి రాజా కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, గ్లోబల్ అవకాశాలకు సిద్ధం చేయడం, ఉద్యోగ రంగంలో పోటీని ఎదుర్కొనే సామర్థ్యం కల్పించడం లక్ష్యంగా రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిని మోమెంటోతో సత్కరించారు,, కోర్స్ ఇన్స్ట్రక్టర్స్ కి ప్రశంసా పత్రం, మోమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కార్యక్రమ కోఆర్డినేటర్ బి సుష్మ శ్రీ, కోకన్వీనర్ కే పరిమళ, కోర్స్ ఇన్స్ట్రక్టర్స్ పీ.పాల్ ఫ్రాన్సిస్, జే. జయ ప్రకాష్, డాక్టర్ బి నాగరాజ, పి.రాజు కిరణ్, ఇ ఎల్ టి సెంటర్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తాను

## నూతన సంయుక్త కలెక్టర్ మల్లారపు నవీన్







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించి జిల్లా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తానని నూతన సంయుక్త కలెక్టర్ మల్లారపు నవీన్ పేర్కొన్నారు. కృష్ణాజిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వంచే ఇటీవల నియమి తులైన మల్లారపు నవీన్ బుధవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్ పౌరస రఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డీఎస్ఓ మోహన్ బాబు, బందరు ఆర్డీఓ స్వాతి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం తదితర జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రాధిక, పలువురు కలెక్టరేట్ సిబ్బంది నూతన సంయుక్త కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎవరికీ అప్పగించిన పనులు వారు సజావుగా చేయాలని కలెక్టరేట్ సిబ్బందికి సంయుక్త కలెక్టర్ సూచించారు. తదనంతరం సంయుక్త కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను 2019 బ్యాచ్ ఐఏఎస్ అధికారినని, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన ప్రజా సమస్యలు, భూ సమస్యలు, ధాన్యం సేకరణ సమస్యలను ప్రభుత్వ నియమాల ప్రకారం శక్తి వంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతిని ధులు, జిల్లాలోని ప్రభుత్వ అధికారులందరూ, కలెక్టరేట్ సిబ్బంది, పాత్రికేయులు అందరి సహకారంతో ప్రజలకు మంచి సేవలు అందించే అవకాశం లభిస్తుందని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సంయుక్త కలెక్టర్ సమాధానం చెబుతూ తన స్వస్థలం తిరుపతి అని, అక్కడే విద్యాభ్యాసం చేశానని, సత్యసాయి జిల్లా పెనుగొండలో సబ్ కలెక్టర్ గా పనిచేశానని, శ్రీకాకుళం జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా శిక్షణపొంది అక్కడే సంయుక్త కలెక్టర్ గా కూడా పనిచేశానన్నారు. సి ఆర్ డి ఏ లో అదనపు కమిషనర్ గా పనిచేశామన్నారు. ప్రస్తుతం రెండవసారి సంయుక్త కలెక్టర్ గా కృష్ణాజిల్లాలో పదవీ బాధ్యతలు స్వీకరించామన్నారు. సిఆర్డిఏ పరిధిలో కృష్ణాజిల్లాలో కొన్ని ప్రదేశాలు వస్తాయని వాటి గురించి కొంతవరకు తెలుసునని సంయుక్త కలెక్టర్ చెప్పారు. తదుపరి సంయుక్త కలెక్టర్ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కలెక్టరేట్లోని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికిన గవర్నరు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు









**కృష్ణాజిల్లా మేజర్ న్యూస్ :** బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి దంపతులు సీపీ రాధాకృష్ణన్, ఆర్ సుమతి లకు రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి సతీమణి నారా భువనేశ్వరి ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ దర్శనం, విజయవాడ ఉత్సవ్ 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొను నిమిత్తం గన్నవరం చేరుకున్న ఉపరాష్ట్రపతికి రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజ్యసభ సభ్యులు సాన సతీష్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, పెనమలూరు, గుడివాడ, పామర్రు, పెడన, కైకలూరు నియోజకవర్గాల శాసనసభ్యులు బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాస రావు, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు భారత ఉపరాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు. విమానాశ్రయంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన భద్రత బలగాల నడుమ ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన్న విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

# మంటాడ అండర్ పాస్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి..

## నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రాలు



**పామర్రు మేజర్ న్యూస్:** మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారిపై పమిడిముక్కల మండల పరిధిలోని మంటాడ వద్ద గల అండర్‌పాస్‌లో నిలబడుతున్న నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ అధికారికి పామర్రుకు చెందిన తాడిశెట్టి నాగబాబు వినతిపత్రం పంపారు. వర్షాల కారణంగా నీరు నిరంతరం నిలువ ఉండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, వాహనాలు దెబ్బతింటున్నాయని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, పలుమార్లు ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఎటువంటి పరిష్కారం చూపెట్టడం లేదని పేర్కొన్నారు. జాతీయ రహదారుల అధికారుల నుండి ఎటువంటి శాశ్వత పరిష్కారం తీసుకోని కారణంగా ఆర్టీసీ బస్సులు సైతం అండర్ పాస్ లోనికి వెళ్లకుండా రాంగ్ రూట్ లో ప్రయాణిస్తూ రహదారి నిబంధనలను ఉల్లంఘించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అయినా స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి, నిల్వ నీటిని తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్య మళ్లీ రాకుండా శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.




# విద్యార్థి దశ నుండే సేవభావం కలిగి ఉండాలి

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ. లక్ష్మి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజం స్థాపన ప్రతి ఒక్కరి బాధ్యత అని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ.లక్ష్మి అన్నారు. స్థానిక లేడీ యాంప్తిల్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవభావం కలిగి ఉండాలి అని ముఖ్యంగా బాలికల ఇది భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకొంటారని అన్నారు. ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు మాట్లాడుతూ ఇటువంటి అవగాహనా ర్యాలీలు నిర్వహించడం ప్రజల్లో చైతన్యం తీసుకోని రావడానికి ఎన్ఎస్ఎస్ యూనిట్లు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మమత, హిరణ్మయి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం సరికాదు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ప్రారంభిస్తే, ఆ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని, ప్రభుత్వమే వైద్య విద్యను అందించాలని, మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం సరికాదని, కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్ టి ఎఫ్) కృష్ణాజిల్లా అధ్యక్షుడు కుంభా లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి దేవరకొండ వసంత్ డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణం చేస్తే పేద ప్రజలు నష్టపోతారని, ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని, పిపిపి విధానాన్ని వెనక్కు తీసుకుని ప్రభుత్వమే కొనసాగింప చేయాలని ఎన్ టి ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# గన్నవరంలో కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా



**గన్నవరం, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ పిలుపు మేరకు గన్నవరంలో న్యాయవాదులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట ధర్నా చేపట్టారు. రాష్ట్రంలోని అనేక కోర్టులకు పక్కా భవనాలు లేవని, అద్దె భవనాల్లో కోర్టులు కొనసాగుతున్నందువల్ల తగిన సదుపాయాలు లభించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని కోర్టులకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. అలాగే, న్యాయవాది మరణించిన తర్వాత వారి కుటుంబాలకు తెలంగాణలో మాదిరిగా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని, జూనియర్ న్యాయవాదులకు భృతి మంజూరు చేయాలని, లా నేస్తం నిధులను విడుదల చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన రూ.100 కోట్ల గ్రాంటును ఏపీ బార్ కౌన్సిల్‌కు తక్షణం జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అనుమోలు వెంకటేశ్వరరావు, ఎస్.వి. సాంబశివరావు, డి. బద్రీనాథ్, సక్కుబాయి, వెంకయ్య భాస్కర్, ఈ. వాసుదేవరావు, ఏ. కృష్ణ కిషోర్, జాస్తి తాతారావు, ఈ. వాసవి, ఎన్.బి. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణమేళ" - వీధివిక్రయదారులకు ఋణాలకు దరఖాస్తులు స్వీకరించి, మంజూరు చేయుట

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల ది. 25-09-2025 న ఉదయము 9.00 గంటల నుండి గుజ్జల సరళాదేవి ఫంక్షన్ హాల్, అజిత్ సింగ్ నగర్, రామకృష్ణాపురం, విజయవాడలో ప్రధానమంత్రి స్వానిధి 2.0 పథకం క్రింద వీధి విక్రయదారుల సంక్షేమార్థం ""లోకకల్యాణమేళ" నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో వీధి విక్రయదారులకు పి.యం.స్వానిధి పథకం క్రింద ఋణాలకు దరఖాస్తులు స్వీకరించుట, ఋణాలు మంజూరు చేయుట జరుగును. కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించబడుచున్న ఈ యొక్క అవగాహన సదస్సును వీధి విక్రయదారులు అందరూ సద్వినియోగం చేసుకొనవలసినదిగా కమీషనర్ ధ్యానచంద్ర, హెచ్ యం తెలిపారు.



### అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

పెదపారుపూడి మేజర్ న్యూస్ : మండలంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్న వరాత్ర మహోత్సవాలలో భాగంగా మూడవ రోజైన బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. భక్తులు ఆయా గ్రామాల్లోని ఆలయాలలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్ర మైన పెదపారుపూడి బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన పందిరిలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### బంగారు కుటుంబాల ఎంపికలో జాగ్రత్తలు వహించండి: ఎండిఓ వీర్ల



పమిడిముక్కల మేజర్ న్యూస్ : గ్రామాలలో బంగారు కుటుంబాల లబ్ధిదా రుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర్ల సీతారామరాజు విజ్ఞప్తి చేశారు. పమిడిము క్కల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిధిలోని పం చాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి గ్రామాల్లో నిర్వహించనున్న సర్వే పై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఎండిఓ సీతారా మరాజు మాట్లాడుతూ గతంలో గుర్తించిన బంగారు కుటుంబాలను తిరిగి పరిశీలన చేయడం ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. అ లాగే వారి కనీస అవసరాలు గుర్తించడం కూడా సర్వేలో ప్రాధాన్యత అంశ మని పేర్కొన్నారు. వీటితోపాటు ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చే మార్గదర్శులను కూడా గుర్తించి సమాచారం సేకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ డి.వెంకటేశ్వరరావు, రీసోర్స్ పర్సన్ లు లక్ష్మి, శ్రీనివాస్ లు పాల్గొని గ్రామాలలో నిర్వహించే సర్వేపై కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు.

### పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎండిఓ



పమిడిముక్కల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పమిడిముక్కల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పౌష్టికాహార మహోత్సవాలలో భా గంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం డిఓ వీర్ల సీతారామరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నా రులకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మంగా అందిస్తున్న పోషకాహారాన్ని సద్విని యోగపర్చుకోవాలని సూచించారు. అలాగే తహసిల్దార్ సిహెచ్.నవీన్ కుమా ర్ పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. కపిలేశ్వర పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఇందు తల్లిపాల యొక్క విశిష్టతను, అలాగే పిల్లలకు ఆరు సంవత్సరముల వయసు వచ్చేవర కు అందించాల్సిన పోషక విలువలు కలిగిన ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఉష, అబ్దుల్ సలీమున్నీసా, అనిత, ఎపిఎం వెంకటేశ్వరరావు, పిహెచ్ఎన్ రూన్నీ రాణి లు తల్లులకు పలు సూచనలను అందించారు. ఈ సందర్భంగా నలుగురు చిన్నారులకు డాక్టర్ ఇందు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, పలువురు తల్లులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని... దుర్గామాతను వేడుకున్నాను...

**పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష**

ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ : సాధారణ భక్తుల దర్శనాలకి పెద్దపీట వేస్తున్నామని మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్న కూటమి ప్రభుత్వం నవరాత్రి ఉత్సవాలకు చేసిన ఏర్పాట్ల పట్ల ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాతను ఆమె బుధవారం దర్శించుకున్నారు.

# కోతకు గురవుతున్న పాత ఎడ్లంక గ్రామాన్ని పరిరక్షించాలి

**అసెంబ్లీలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి**



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : కృష్ణానది వరదలతో కోతకు గురవుతున్న పాత ఎడ్లంక గ్రామాన్ని పరిరక్షించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల జీరో అవర్ సమయంలో ఆయన అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక దీవి గ్రామం ఎదుర్కొంటున్న కోత సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల కృష్ణానదికి వరదలు తీవ్రంగా రావటంతో పాటు, నదీ గమనంలో మార్పు రావటంతో ఎడ్లంక గ్రామం తీవ్రంగా కోతకు గురి అవుతూ వచ్చింద న్నారు. చాలా ఇళ్ళు కూలిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. గ్రామంలోని చాలా భాగం లోపలికి కృష్ణానది చొచ్చుకువచ్చిందని తెలిపారు. గతంలో నది కోత కారణంగా కొన్ని ఇళ్ళు నదిలో కలిసిపోగా, తాజా వరదలతో మంగళవారం నాలుగు ఇళ్ళు నదిలో కలిసిపోయినట్లు తెలిపారు. ఆ గ్రామాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రత్యేకించి కృష్ణానది వరదల కారణంగా ఎడ్లంక దీవి కోతకు గురవుతున్న ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వరదలు వచ్చిన సమయంలో దీవి వాసుల రాకపోకలు సాగించటం కష్టసాధ్యంగా ఉందని, దీవి వాసులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు వంతెన నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎడ్లంక దీవిలో నివసించే ప్రజలందరూ నిరుపేద ఎస్సీ, బీసీ వర్గాల వారు అత్యధికముగా జీవిస్తున్నారని తెలిపారు. ఎడ్లంక దీవి ప్రజలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందుల్లో, తీవ్ర ఆవేదనలో ఉన్నారని తెలిపారు. అక్కడి ప్రజల ఆవేదన గమనించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కోరారు.

### ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మేజర్ న్యూస్ : భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన అనంత రం తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రానికి సిపి రాధాకృష్ణన్ విచ్చేసిన సందర్భంగా గన్నవరం విమానాశ్ర యంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విజయవాడలో జరుగుతున్న ఉత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉపరాష్ట్రపతికి అంతకుముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు కూడా స్వాగతం పలికారు.

### జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం : మహిళ మృతి



పమిడిముక్కల మేజర్ న్యూస్ : మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహ దారిపై మండల పరిధిలోని తాడంకి పంచాయతీ పరిధి లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాల ప్రకారం మచిలీపట్నం నుండి బుల్లెట్ మోటార్ సైకిల్ వాహనంపై భార్యాభర్తలు విజయవాడ వెళుతుండగా తాడంకి వద్ద టీవీఎస్ మోపెడ్ వీరి వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెనుక కూర్చుని ఉన్న మహిళ కింద పడటంతో రోడ్డు దెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందిన వెంటనే పమిడిముక్కల ఎస్సై బి.శ్రీను సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతి చెందిన మహిళ మచిలీపట్నంకు చెందిన వీరంకి నాగలక్ష్మి (42) గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన నాగలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి



చల్లపల్లి, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆచా ర్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుం టూరు లాం ఫామ్ (క మ్యూనిటీ సైన్స్ కళాశాల) విద్యార్థినిలు సూచించారు. గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పురిటిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద ఆరోగ్యం, పోషకాహార సందేశాల వ్యాప్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరం వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహా రపు అలవాట్లు, జ్వర నివారణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 10 థీమ్స్ ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు విద్యార్థినిలు వివరించారు.

### ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా కృష్ణకుమారి



చల్లపల్లి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా చల్లపల్లి సర్పంచ్, కృష్ణాజిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. జలవనరులశాఖ ఆధ్వర్యంలో విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో జరిగిన ప్రమాణస్వీకారోత్సవంలో కృష్ణకుమారి బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టరుగా నియమితులైన కృష్ణకుమారిని ఈ సందర్భంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), కార్పొరేషన్ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, ఎండి ఎస్. తిరుమలరావు, జలవనరులశాఖ ఉన్నతాధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

### పెరుగుతున్న వరద



చల్లపల్లి,మేజర్ న్యూస్: ప్రకా శం బ్యారేజీ నుంచీ కృష్ణానది కి వరదనీటిని విడుదల క్రమేపీ పెరుగుతుండటంతో నదిలో నీటిప్రవాహం వేగంగా జరుగుతోంది. బ్యారేజీ వద్ద బుధవారం మధ్యాహ్నానికి నాలుగున్నర లక్షల క్యూసెక్కుల నీటి విడుదల జరగటంతో నదిలో వరదప్ర వాహం పెరుగుతోంది. మండ పరిధిలోని రాముడుపాలెం పుష్కరఘాట్ వద్ద మెట్లు నీటమునిగాయి. నడకుదురు, నిమ్మగడ్డ తదితర గ్రామాల్లో పల్లప్రాం తాల్లోకి వరదనీరు వస్తోంది. నదిపక్కనే ఉన్న చేలకు సమాం తరంగా నీటిప్రవాహం జరుగుతోంది. మరో రెండడుగుల మేర పెరిగితే పొలాల్లోకి నీరువస్తుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే నదిపక్కనే ఉన్న ఇటుక బట్టీలు నీటముంపుకు గురయ్యాయి.

### శ్రీశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి గురుదేవుల జన్మ దినోత్సవ వేడుకలు



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 24,మేజర్ న్యూస్ : జగ్గ య్యపేట పట్టణంలోని శ్రీశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి గురుదేవులవారి స్వగృహంలో బుధవారం అంగరంగ వైభవంగా అనేకమంది శిష్యులు, ఆధ్యా త్మిక ప్రవచకులు, భక్తులు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. జగ్గయ్యపేట పట్టణంలో 2003లో గాయత్రి ఆశ్రమ పనులు ప్రారంభించి 2004లో గాయత్రి ఆశ్రమాన్ని ప్రారంభించారు.అప్పటినుండి వారికి ఈ ప్రాంతంలో అనేకమంది శిష్య బృందం ఉన్నారు.ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక ప్రవచనం అందజేయడం లో వారు దిట్ట.జగ్గయ్యపేటనియోజకవర్గంలో టీటీడీ వారి ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలలో సుమారు 25 కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధర్మంగా ఉంటూ దానధర్మాలు చేయాలని అదే విధంగా భగవంతుని సేవ చేయాలని, అందరిలో భగవంతుడు ఉన్నాడని ఈర్ష దేశాలను వదిలేసి స్వధర్మాన్ని మరిచి పరధర్మం కోసం ప్రాకులాడని, శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రులలో అమ్మ సేవ చేయాలని అమ్మను స్మరించాలని అమ్మ అనుగ్రహం పొందాలని విశేషమైనటువంటి సేవలుచేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతూ అమ్మ సేవ చేయాలని కోరుతున్నాన్నారు.అమ్మ సేవ చేయుటలో కుల మతాలకు అతీతముగా చేయవచ్చని మనిషి అయినా జంతువైనా సంస్కారవంతంగా జీవించాలని ఉపోద్ఘాటించారు.

### శ్రీఅన్నపూర్ణాదేవిగా అమ్మవారి దర్శనం



చల్లపల్లి, మేజర్ న్యూస్ : శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చల్లపల్లిలోని శ్రీఅన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వ రస్వామి వారి ఆలయం, శ్రీకన్య కా పరమేశ్వరీ అమ్మవారి ఆల యం, మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు శ్రీపృధ్వీశ్వర క్షేత్రం లో శ్రీబాలాత్రిపురసుందరీదేవి అమ్మవారికి, లక్ష్మీపురంలోని శ్రీ దుర్గా పార్వతీసమేత సోమేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీబాలా త్రిపుర సుందరి సహిత లక్ష్మీనాంచారమ్మ అమ్మవారి ఆలయం, రామానగరం క్షత్రోల్లోని ఉత్సవపందిరితోపాటు పలు గ్రామాల్లోని ఆలయాలు, ఉత్సవ పందిళ్లలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమివ్వగా, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి ఉల్లిపాలెం గ్రామస్తులు ఘన నివాళి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భూదాన ఉద్యమంలో తన ఐదెకరాల భూమిని దానం చేసిన ఉదాత్త నేత మండలి వెంకట కృష్ణారావు అని వక్తలు పేర్కొన్నారు. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, కోడూరు మాజీ ఎంపీపీ మాచర్ల భీమయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు బొలిశెట్టి విఠల్ రావు, మాజీ డీసీ వైస్ చైర్మన్ గుడిసేవ సూర్యనారాయణ, నీటి సంఘ అధ్యక్షులు బడే భావన్నారాయణ, ఉల్లిపాలెం గ్రామ కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ 1977లో సంభవించిన దివిసీమ పెను తుఫాన్ ఉప్పెన ప్రభావిత గ్రామాల పునర్నిర్మాణంలో భాగంగా ఎంవీ కృష్ణారావు పది వేల గృహాలు నిర్మించారని తెలిపారు. ఉప్పెనకు ధ్వంసమైన దివిసీమలో అనతికాలంలోనే రోడ్లు, తుఫాన్ షెల్టర్లు నిర్మించి, విద్యుత్, టెలిఫోన్, తదితర మౌళిక సౌకర్యాలన్నీ కల్పించి జనజీవనం సాధారణ స్థితికి తెచ్చారని స్మరించుకున్నారు. దివిసీమ పునర్నిర్మాతగా నియోజకవర్గ ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచి ఉన్న కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరగటం ఆయన ఖ్యాతికి నిదర్శనం అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అవనిగడ్డ కూటమి నాయకులతో పాటు ఉల్లిపాలెం నాయకులు ఎల్.గోవర్ధన్, ఏ.రామ్మోహనరావు, దాసరి సాంబశివరావు, సిద్దినేని శ్రీమన్నారాయణ, ఎం.శ్రీనివాసరావు, గళ్ళా పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలపై అసెంబ్లీలో చర్చ శుభ పరిణామం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలపై అసెంబ్లీలో చర్చ శుభ పరిణామం అని ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు బీరం వెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మండలి బుద్ధప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సంఘ నాయకులు మండలి ని శాలువాతో సత్కరించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో గ్రంథాలయాల గురించి, తమ ఉద్యోగుల సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఐవీవీ రామారావు, టీ.కృష్ణకుమారి, డీ.వీ.నాగ రవి, డీ.సుబ్రహ్మణ్యం, ఐ.చంద్రశేఖర్, ఎం.సుబ్బారావు, ఎం.శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈనెల 28న అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జరిగే ఉచిత వైద్య శిబిరం సద్విని యోగం చేసుకోవాలని గ్రామ గ్రా మాన ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని పులిగడ్డలో టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి గుంటూరు వినయ్ బాబు, టీడీపీ బీసీ నాయకులు చెన్ను బాబూరావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ నెల 28వ తేదీ ఆదివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో అందించే ఉచిత వైద్య సేవలు వివరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పి ఫోర్ తో పేదలకు అండగా నిలుస్తున్న దాతలు, స్వచ్ఛంద సంస్థలు



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య, ఆరోగ్య, విద్యా పరంగా అండగా నిలవడం కోసం "పి ఫోర్" పథకాన్ని ప్రవేశపెట్టిందని గద్దె క్రాంతి తెలిపారు. ఈ పథకంలో దాతలు ముందుకు వచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు తోడ్పడుతున్నారని అన్నారు. బుధవారం ఉదయం డివిజన్ల పర్యటనలో భాగంగా 19వ డివిజన్ గ్రీన్‌ల్యాండ్ ప్రాంతంలో గద్దె క్రాంతి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా బిరుదుల రాణి కుమారుడు సుకుమార్ అంగ వైకల్యంతో బాధపడుతున్నాడని ఇటీవల స్థానికులు గద్దె క్రాంతి కుమార్ కు తెలియజేశారు. పటమటకు చెందిన మద్దిశెట్టి సీతారామ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించిన రూ.15 వేలు విలువ చేసే వీల్ ఛైర్ ను బుధవారం నాడు గద్దె క్రాంతి కుమార్ అందజేశారు. అనంతరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న టిడిపి కార్యకర్త విన్నకోట చిట్టిబాబు ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకుని పరామర్శించారు. చిట్టిబాబు వైద్యం విషయంలో తాము అండగా ఉంటామని చిట్టిబాబు కుటుంబ సభ్యులకి గద్దె క్రాంతి ధైర్యం చెప్పారు. టిడిపి నాయకురాలు కోడూరు నాగమణి భర్త శ్రీను ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని కూడా గద్దె క్రాంతి కుమార్ పరామర్శించి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు భాగం సాయిప్రసాద్, ఎస్.ఫిరోజ్, కంచర్ల శ్రీను, పిడతల కోటి, పరిసిపోగు విజయ్, వల్లభదాసు సాయమ్మ, జహీర్, కోలికొండ నాని, గఫూర్, నామాల జ్యోతి, దూరి శేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ జిఇసిలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ సెప్టెంబరు 24 :** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో 56 వ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.సిద్ధయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి వేదికపై ఆశీనులైనారు. ముందుగా ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు స్వాగత నృత్యంతో ఆహ్వానం పలికారు. అనంతరం సేవా కార్యక్రమాల ఆవశ్యకతను, సమాజానికి స్వచ్ఛంద సేవకుల అవసరాన్ని తెలిపే సందేశాత్మక లఘు నాటికలను ప్రదర్శించారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.నవీన్ కుమార్ వార్షిక నివేదికను సమర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు మాట్లాడుతూ మహాత్మ గాంధీ ఆలోచనలు, ఆశయాల మేరకు యువత శక్తి నిర్వీర్యం కాకుండా మానసిక, శారీరక దృఢత్వం సాధించాలంటే సేవా మార్గమే సరియైనది అని నిర్ణయించి ఆ దిశగా జాతీయ స్థాయిలో జాతీయ సేవా పథకం ప్రారంభమైందని అన్నారు. అటువంటి సుధీర్ఘ చరిత్ర కలిగిన ఎన్.ఎస్.ఎస్. లో భాగస్వామ్యం కలిగి ఉండడం మన అదృష్టంగా భావించాలన్నారు. ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్. బ్యాండ్ చూపిన ప్రతిభ జె.ఎన్.టి.యు.కె. కాకినాడ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ప్రశంసలను అందుకుందన్నారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహ తో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్ధి వాలంటీర్లను అభినందించారు. సాంకేతిక విద్యతో పాటు సామాజిక బాధ్యత తో పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న విద్యార్థులు సామాజిక సైనికులని డాక్టర్ పి.కోదండ రామారావు కొనియాడారు. సమాజానికి సేవ చేయడమంటే విద్యార్ధి తన వ్యక్తిత్వానికి పదును పెట్టడమేనని అన్నారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులకు తాము చేసిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను, రక్త దానం చేసినందుకు రోటరీ క్లబ్ వారి ధృవీకరణ పత్రాలను కళాశాల పరిపాలనా అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఎం.బాబూరావు, డాక్టర్ ఎస్.నారాయణ, డాక్టర్ ఏ.హెచ్.ఎల్.స్వరూప్, డాక్టర్ డి.ఎన్.వి.ఎస్. ఎల్.ఎస్.ఇందిర, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు ఉంటే చెప్పండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామంలో తాగునీటి సమస్యలు ఉంటే పంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కోరారు. బుధవారం పంచాయతీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్‌ను లిక్విడ్ క్లోరినేషన్ ద్వారా శుభ్రపరిచి తాగునీటి సరఫరా చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వస్తున్న తరుణంలో మంచినీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.అనిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభు ప్రభాకర్,ఏఎన్ఎం సునీత,ఆశ వర్కర్ నిర్మల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులు






**నాగాయలంక సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్:** నాగాయలంక మండలం నాగాయలంక గ్రామంలోని తీర ప్రాంత మత్స్యకారులు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారు. తరచూ కృష్ణా నదికి వరదలు వచ్చుట చేత వారికి ఉన్న ఇంటి ఆవరణలోకి తరచూ నీరు వచ్చుట చేత వేటకు వెళితే ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయో అనే ఇబ్బందులు చేత వరద ఎప్పుడూ తగ్గుతుంది,మేము ఎప్పుడు వేటకు వెళ్లే దే మో, చేపలు పడితే గాని మాకు జీవనోపాధి కలుగుతుంది. అని భార్యా బిడ్డలతో సహా మనో, వే ధన చెందుతున్నారు వేట మీద ఆధారపడి,జీవించే మత్స్యకారులు అందరూ ఉపాధి కోల్పోయి దీన స్థితిలో, కృష్ణా నది ఒడ్డున ఉన్న వరద ప్రవాహాన్ని చూస్తూ దిగులుగా వేచి చుస్తూన్నారు. ప్రభుత్వం వారు మత్స్యకారులను ఆదుకొని కొంత సహాయ మై నా, చెయ్యమని, కడుపు నింపుకోవడానికి కనీసం రేషన్ బియ్యం అయినా సరే సప్లై చేయమని నిత్యవసర సరుకులు ఇప్పించమని, ప్రాధేయ పడు తున్నారు కనుక అధికారులు వేట ఆడే మత్స్య కారుల బాధను గ్రహించి వారు ఎవరెవరో ఇబ్బందులు పడుతున్నారు గ్రహించి వారి బాధను తీరు స్తార ని ఆశతో ఎదురు చూస్తూన్నారు.

## కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో వైభోగంగా నవరాత్రి మహోత్సవాలు



**నాగాయలంక సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలోని కృష్ణా నది ఒడ్డున గల శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో అత్యంత వైభోగంగా, నవరాత్రి మహోత్సవాలు అమ్మవారికి జరుగుతున్నవి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా, మృదునూరి శ్రీనివాస శర్మ, అంబ. జానకి, రామశర్మ, మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత,భక్తి పార వశ్యంతో, వైభోగంగా, శ్రీ కనకదుర్గ అమ్మవారి కి,నవరాత్రి పూజా, మహో త్సవము లు, అత్యంత కనుల పండగగా దాతల సహాయ సహ కారములతో పూజా కార్యక్రమంలో అనునిత్యం జరుగుతున్నాయి.కార్యక్రమములో భాగ ముగా, ఈల చెట్ల దిబ్బ వాస్తవ్యులు,చెన్ను. శ్రీనివాసరావు దంపతులు, అమ్మ వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. కార్యక్రమాలకి చుట్టుపక్కల గ్రామ ప్రాంత నివాస ప్రజలు, భక్తులు, వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ప్రతిరోజు కార్యక్రమాలు వీక్షించుచున్నారు.

## పాత ఎడ్లంక పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణానది గర్భంలో ఉన్న పాత ఎడ్లంక పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపడుతోందని ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పాత ఎడ్లంక దీవి గ్రామ కోత సమస్యను వరద నీటిలో మర పడవపై వెళ్లి పరిశీలించారు. తాజాగా కృష్ణానదిలో నాలుగు లక్షలకు పైగా వరద ప్రవహిస్తున్న నేపథ్యంలో కోత పెరిగి మరో ఇల్లు నదిలో కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న సమస్యను పరిశీలించారు. కొద్దిరోజులుగా కృష్ణానదికి వరద కొనసాగుతున్న నేపథ్యంలో నది అంచున తాజాగా కోత మరింతగా పెరిగినట్లు గుర్తించారు. ఇప్పటికే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ నాయకుల కృషితో కేంద్ర బృందం పరిశీలించి కోత నివారణ చర్యలకు తగిన పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. తాజా పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, వడుగు రవి పాల్గొన్నారు.

# నిరంతర భక్తుల సేవలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్





**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్న వరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నా లజీని ఉపయోగించుకుని పటిష్టమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా అమ్మవారి దర్శనం కోసం ఎంతో వ్యయప్రయాసలు పడుతూ వచ్చే దివ్యాంగులు, వృద్ధులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే సదుద్దేశంతో పోలీస్ సేవాదళ్ ను ఏర్పాటు చేసి వృద్ధులు, దివ్యాంగులు అమ్మవారి దర్శనం చేసుకోవడంలో సహాయం చేయడం జరుగు తుంది. బుధవారం భారత ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు డ్రోన్ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తగు ఆదేశాలను జారీచేయడం జరుగుతుంది. సి.పి. ఆదేశాల ప్రకారం డి.సి.పి. కె.జి.వి.సరిత టెంపుల్ పైన ఏరియాలను స్వయంగా పరిశీలించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ బంధోబస్త్ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. అనంతరం నగర పోలీస్ కమీషనర్ పున్నమిఘాట్‌లో జరుగు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి వస్తున్న నేపథ్యంలో సదరు పున్నమిఘాట్ ఏరియాలను పరిశీలించి ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్త్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# దర్శనానికి వెళ్లే దారిలో వాటర్ పాయింట్లు దూరంగా ఉండకూడదు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** భక్తులు దర్శనానికి వెళ్లేదారిలో వాటర్ పాయింట్లు దూరంగా ఉండకూడదని వారికి అతి చేరువలో ఉండేటట్టు చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా భవాని ఘాట్, పున్నమిఘాట్, కృష్ణవేణిఘాట్, రథం సెంటర్, కేటీ రోడ్, మిల్క్ ప్రాజెక్ట్, సివిఆర్ ఫ్లై ఓవర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకలలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు త్రాగునీటి సరఫరా అందించడంలో వాటర్ పాయింట్లు ఒకదానికి ఒకటి దూరంగా ఉండకూడదని, భక్తులకు దాహం వేసే లోపు దాహం తీర్చే పాయింట్ ఒకటి ఉండాలని, తన పర్యటించినప్పుడు పలు ప్రాంతాల వద్ద వాటర్ పాయింట్లు దూరంగా ఉన్నాయని గమనించి అక్కడ మరిన్ని కొత్త వాటర్ పాయింట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దసరా ఉత్సవాలకు 39 వాటర్ పాయింట్లు పెట్టినప్పటికీ, భక్తుల అవసర నిమిత్తం ఇంకో రెండు పాయింట్లు పెంచామని చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరిన్ని వాటర్ పాయింట్లు అవసరానికి తగ్గట్టుగా పెంచాలని అధికారులను ఆదేశించగా ప్రస్తుతం 49 వాటర్ పాయింట్లను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. తదుపరి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ వద్ద గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రాగునీటి వాడకనీటి సరఫరాలో ఎటువంటి లోపం ఉండరాదని, ఆహారంలో నాణ్యత ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణ ప్రజలకు కల్పించాలని అన్న క్యాంటీన్లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులఅధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు.



# 27న గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ.**

**కృష్ణాజిల్లా మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను 27 తారీకు శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎ్రస్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రింగిల్ ఐటి వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో టైర్స్ లిమిటెడ్, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, జెసి గ్రాఫిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, పేటిఎమ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్



కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఫార్మసీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, సెప్టెంబర్ 27న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఆసక్తి, అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9494005725, 8885159008 నేంబర్లను సంప్రదించాలని కోరారు.



## అమ్మవారి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో సాగాలి

**అమ్మవారిని దర్శించుకోవడం దివ్యమైన అనుభూతి**

**దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటి**

**భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్**

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రులలో మూడవ రోజు అయిన బుధవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఉప రాష్ట్రపతికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి క్యూలైన్లలోని భక్తులకు అభివాదం చేస్తూ మహ మండపానికి చేరుకున్నారు. అక్కడ ఉపరాష్ట్రపతి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధికి చేరుకొని అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించు కున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ ఉపరాష్ట్రపతికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉపరాష్ట్ర పతి మీడియాతో మాట్లాడుతూ.... అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకోవడం దివ్యానుభూతి అని చెప్పారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటని చెప్పారు. రాష్ట్రం అద్భుతమైన వృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్న ప్రసాదం తయారీ, అందజేయడంపై జాయింట్ కలెక్టర్ తనిఖీలు



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివస్తున్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి అమ్మ దర్శనం ఆధ్యాత్మిక వాతావరణంలో సంతృప్తికరంగా జరిగేలా చేసిన ఏర్పాట్లు విజయమంతమవుతున్నాయి. అమృతతుల్యమైన అన్నప్రసాదాన్ని అందించడంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్న ప్రసాదం తయారీ, అందజేయడంపై తనిఖీలు నిర్వహిస్తున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999